మంథని: అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, జడ్పీ చైర్మన్ పుట్ట మధు

పెద్దపల్లి టౌన్ : నాయకులకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

కోల్‌సిటీ : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, నాయకులు

జూలపల్లి : నివాళులర్పిస్తున్న రఘువీర్ సింగ్, నాయకులు

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

ధర్మారం : నినాదాలుచేస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, నాయకులు

పెద్దపల్లి రూరల్ : నివాళులర్పిస్తున్న కలెక్టర్

సెంటినరీకాలనీ : అంబేద్కర్ జయంతి వేడుకలో జడ్పీ చైర్మన్ పుట్ట మధు, నాయకులు

కాల్వశ్రీరాంపూర్ : నివాళులర్పిస్తున్న తహసీల్ సిబ్బంది

ఓదెల: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

పెద్దపల్లి/పెద్దపల్లి టౌన్/పెద్దపల్లిరూరల్/ ఏప్రిల్14: అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లాలోని ప్రజాప్రతినిధులు,అధికారులు, నాయకులు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో బాబా సాహెబ్‌కు ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, జిల్లా అదనపు కలెక్టర్, వివిధ శాఖల అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడి, అంబేద్కర్ సంఘం, ప్రజాసంఘాల నాయకులు మహనీయుల ఆశయ సాధన కమిటీ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పంచాయతీల్లో కార్యదర్శులు అంబేద్కర్ జయంతి నిర్వహించారు. పెద్దకల్వలలో ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆకుల వెంకటేశ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి, నాయకులు దాసరి ఊష బాలింతకు పండ్లు పంపిణీ చేశారు. వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం నాగైలేశ్వర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, నాయకులు బండారి శ్రీనివాస్ గౌడ్, సలేంద్ర రాములు యాదవ్, పెంచాల శ్రీధర్, నర్ల అంజయ్య యాదవ్ అంతగిరి కొమురయ్య, కన్నూరి శ్రీశైలం, కారెంగుల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఓదెలలో..

ఓదెల, ఏప్రిల్ 14:కొలనూర్‌లో అంబేద్కర్ చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహంపై పూల వర్షం కురిపించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, తహసీల్దార్ యాకన్న, దొడ్డె శంకర్, మద్దెల నర్సయ్య, ఎంపీటీసీ కారెంగుల శ్రీనివాస్, పల్లె కనకయ్య, సాత్తూరి అనిల్, మాటూరి నర్సయ్య, శనిగరపు రమేశ్, మాట్ల రాజయ్య, గుండేటి ఐలయ్య, సాత్తూరి రవి, మద్దెల శ్రీనివాస్, దొడ్డె స్వామి, పల్లె ప్రశాంత్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌లో..

సుల్తానాబాద్‌రూరల్,ఏప్రిల్14: అల్లీపూర్, రేగడి మద్దికుంటకలో గసిగంటి శ్రీనివాస్, తాడూరి రమేశ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ కోదాటి రాజ కొమురయ్య, మాజీ ఎంపీటీసీ నోముల రాజిరెడ్డి, గట్టు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్14 : స్థానిక తహసీల్ కార్యాలయం, కూనారం, మల్యాల లోని అంబేద్కర్ విగ్రహం వద్ద, మాలమహానాడు కమ్యూనిటీ హాల్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే విజయరమణారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, మాల మహానాడు జిల్లా కన్వీనర్ మాదాసి సతీశ్, ఎంపీటీసీలు, తహసీల్దార్ జాహెద్‌పాషా, సిబ్బంది, దళిత సంఘాల నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, ఏప్రిల్ 14 : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురికి స్వీట్లు పంచి పెట్టారు. ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, తహసీల్దార్ బషీరొద్దీన్, ఎస్ఐ శ్రీధర్, ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు దండె వెంకటేశం, ఆర్ఐ సదయ్య, మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు దారబోయిన నరసింహం, నాయకులు కొప్పుల మహేశ్, మానుమండ్ల శ్రీనివాస్, కంకణాల జ్యోతిబసు, మానుమండ్ల సంపత్ పాల్గొన్నారు.

ధర్మారంలో..

ధర్మారం,ఏప్రిల్14: మేడారంలో జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి వెంకట్ సచిన్ రెడ్డి అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బార్ అసోషియేషన్ ప్రెసిడెంట్ నార అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకారి రాజేశం,వైస్ ప్రెసిడెంట్ బొట్ల లక్ష్మీ నర్సయ్య, కార్యదర్శి నూనె సత్యనారాయణ,కోశాధికారి ఎంపల్లి ప్రకాష్,ధర్మపురి బార్ అసోషియేషన్ ఉపాధ్యక్షుడు రామడుగు రాజేష్ న్యాయవాదులు రజిత, సరిత, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ధర్మారంలోని అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు.

గోదావరిఖనిలో..

గోదావరిఖని/కోల్‌సిటీ, ఏప్రిల్ 14: ఆర్జీ-1 ఏరియాలో సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్జీ-1 ఇన్‌చార్జి జీఎం బానోతు సైదులు అంబేద్కర్ చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కొత్తకూరగాయల మార్కెట్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఇన్‌ఛార్జి జీఎం సైదులు, వివిధ శాఖల అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో ఎస్‌వోటు జీఎం రామ్మోహన్, ఏజీఎం లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ సెక్రెటరీ స్వామి, సీఎంఓఏఐ అధ్యక్షులు కోల మల్లేశ్, ఎస్సీ లైజన్ ఆఫీసర్ వెంకటే శ్వర్లు, కారం పద్మ, ఈర్ల రాజేశ్, జనగామ నర్సయ్య, శ్రీనివాస్ నాయక్, తిరుపతి, కిరణ్‌బాబు, రాంమ్మూర్తి, నాగేశ్వర్, నారాయణ, జితేందర్ సింగ్, వర ప్రసాద్, చిలుక శ్రీనివాస్, డాక్టర్ కిరణ్‌రాజ్‌కుమార్, బాల సుబ్రహ్మణ్యం వీరారెడ్డి, సారంగపాణి, హనుమంత రావు, లింగమూర్తి, రాంచందర్ తదితరులున్నారు.

కోల్‌సిటీ, ఏప్రిల్ 14: రామగుండం నగర పాలక సంస్థ, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని మున్సిపల్ కార్యాలయం టీ జంక్షన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పాలకుర్తి జడ్పీటీసీ కందుల సంధ్యారాణి పోశం, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్, మేయర్ బంగి అనిల్ కుమార్, కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ నివాళులర్పించారు. కార్యక్రమాల్లో నాయకులు బొంకూరి మధు, సతీశ్, నాతరి రాయమల్లు, కొంకటి లక్ష్మణ్, మైస రాజేశ్, మంతెన ఇలంగయ్య, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, కల్వల శిరీష, బొంతల రాజేశ్, ముస్తఫా, కొలిపాక సుజాత, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్టీపీసీలో

జ్యోతినగర్, ఏప్రిల్ 14: ఎన్టీపీసీ టౌన్‌షిప్ పార్కులోని అంబేద్కర్ విగ్రహానికి ఈడీ కేధార్ రంజన్ పాండు పూలమాల వేసి ఘన నివాళుల ర్పిం చారు. అంతకుముందు టౌన్‌షిప్‌లో ప్రభాత్ భేరి నిర్వహించారు. ఎన్టీపీసీ ఎన్‌బీసీ మెంబర్ బాబర్ సలీంపాషా, ఎన్టీపీసీ జీఎంలు, ఉన్నారు.

రామగుండంలో...

రామగుండంలోని అంబేద్కర్ చౌక్‌లో రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్లు కౌశిక లత, కన్నూరి సతీశ్ కుమార్, ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షు డు బుషపాక సంతోష్, కార్పొరేషన్ అధ్యక్షుడు కుక్క గంగాప్రసాద్, నాయకులు ఉన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి, ఏప్రిల్14: కన్నాల, జీడీనగర్, బసంత్ నగర్‌లలో అంబేద్కర్‌చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. బసంత్‌నగర్‌లో అన్నదానం చేశారు.

ఆర్ఎఫ్‌సీఎల్‌లో

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 14: రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్ కర్మాగారంలో ఆర్ఎఫ్‌సీఎల్ సైట్ ఇన్‌చార్జి, సీజీఎం ఎస్‌కే ఝా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఇక్కడ ఆర్ఎఫ్‌సీఎల్ అధికారులు, గుర్తింపు సంఘం నాయకులు ఉన్నారు.

రాజ్యాంగాన్ని అనుసరించే ప్రత్యేక రాష్ట్రం : పుట్ట

మంథని/మంథని రూరల్/కమాన్‌పూర్, ఏప్రిల్ 14: అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అనుసరించే రాష్ట్రాన్ని సాధించు కున్నామని జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధూకర్ అన్నారు. మంథనిలోని అంబేద్కర్ విగ్రహానికి పుట్ట మధూకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్, ఆరెపల్లి కుమార్, మంథని లక్ష్మణ్, రాజయ్య పాల్గొన్నారు. మంథని పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, దళిత, ప్రజాసంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమాన్‌పూర్ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి జడ్పీ చైర్మన్ పుట్ట మదు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జక్కు రాకేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ మేకల సంపత్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గడప కృష్ణమూర్తి, గుర్రం లక్ష్మీమల్లు, నాయకులు చంద్రమౌళి, అంబటి కనకయ్య, తిరుపతి పాల్గొన్నారు.

ముత్తారంలో..

ముత్తారం, ఏప్రిల్ 14: ఓడేడ్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో, పారుపల్లిలో మాజీ జడ్పీటీసీలు నాగినేని జగన్‌మోహన్ రావు, చొప్పరి సదానందం, దొడ్డ బాలాజీ, అడవిశ్రీరాంపూర్‌లో వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ బీఆర్ఎస్, కాంగ్రెస్ , బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం : మంత్రి శ్రీధర్ బాబు

మంథని, ఏప్రిల్ 14: రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ఏర్పాటు చేసేలా కృషి చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంథనిలోని అంబేద్కర్ విగ్రహానికి మంత్రి శ్రీధర్‌బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ స్ఫూర్తితో, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందన్నారు. ఇక్కడ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు

జ్యోతినగర్ : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

- పార్టీ మారాలని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఒత్తిడి
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

జ్యోతినగర్, ఏప్రిల్ 14: ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండంలో ప్రజాపాలనకు బదులు పోలీసు పాలనను కొనసాగిస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. ఎన్టీపీసీలో ఏర్పాటు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ఐదు నెలల కాలంలో తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులపై ఎమ్మెల్యే అక్రమ కేసులు పెట్టి భయాందోళనకు గురిచేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మారుతారా? లేక పోలీసు కేసులు కావాలా అని బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పారు. ఇటీవల రెండో డివిజన్‌లో జరిగిన ఓ సంఘటన కేసులో సంబంధం లేని డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావుపై కేసునమోదు చేశారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేకు ఓటు వేసి గెలిపిస్తే ఎన్టీపీసీలోని చిరు వ్యాపారులను రోడ్డున పడేశారన్నారు. ముందుగా ఉపాధి కల్పిస్తామని చెప్పిన ఎమ్మెల్యే ఇప్పుడు ముఖం చాటేయడం బాధకరమన్నారు. చిరువ్యాపారులకు ఉపాధి కల్పించాలన్నారు. 420 హామీలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న కొప్పుల ఈశ్వర్‌ను ఎంపీగా గెలిపించుకోవాలన్నారు. ఇక్కడ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు అచ్చెవేణు, బుర్ర శంకర్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

రైతులను కన్నీరు పెట్టిస్తున్న కాంగ్రెస్

పాలకుర్తి, ఏప్రిల్ 14: రాష్ట్రంలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ మూడు నెలల కాలంలోనే రైతులను కన్నీరు పెట్టిస్తున్నదని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తరపున బసంత్‌నగర్‌లో ఎంపీ ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సమావేశంలో అంతర్గాం జడ్పీటీసీ ఆముల నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు ఇజ్జపూరి నవీన్‌కుమార్, వైఎస్ ఎంపీపీ ఎర్రం స్వామి, కోఆప్షన్ సర్వర్ పాషా, మాజీ సర్పంచ్ కట్టగోల వేణుగోపాల్‌రావు, నాయకులు ముల్కల కొమురయ్య, సంతోశ్‌గౌడ్, హుస్సేన్, బండి శ్రీనివాస్, నరేశ్, నర్సయ్య, తదితరులు ఉన్నారు.

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి పరామర్శ

బసంత్‌నగర్‌కు చెందిన చొప్పరి ఓదెలు(42) రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించారు. ఓదెలు సుదర్శికాలంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఫొటోగ్రాఫర్‌గా, వీడియోజర్నలిస్ట్‌గా పనిచేశాడు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కోరుకంటిచందర్ వద్ద వీడియోగ్రాఫర్‌గా పనిచేశాడు. ఓదెలుకు భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పెద్దకూతురుతో అంత్యక్రియలు జరిపించారు. బీఆర్ఎస్ నాయకులు కౌశికహరి, మాజీ సర్పంచ్‌లు కట్టెకోలవేణుగోపాల్‌రావు, సూర సమ్మయ్య, పర్శవేణి శ్రీనివాస్, నాయకులు పాతరవీందర్, పాత లింగమూర్తి, ముత్యం సంతోష్‌గౌడ్, తువ్వ సతీష్‌యాదవ్, కొంకంటి ప్రభాకర్, పాత్రికేయులు, ఫొటోగ్రాఫర్ల సంఘం నాయకులు, వందలాది మంది యువకులు అంత్యక్రియలకు హాజరయ్యారు.

రేషన్ బియ్యం పట్టివేత

మంథని, ఏప్రిల్ 14: పేదలకు సబ్సిడీపై పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. దారిద్ర్య రేఖకు దిగువనున్న పేదలకు ఆహారాన్ని అందించాలన్న ఉద్దేశతో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యాన్ని స్మగ్లర్లు పక్క రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వారం వ్యవధిలో పెద్ద ఎత్తున రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ నెల 9న మంథని మండలం నాగారం శివారులో ఆటో ట్రాలీలో 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. తాజాగా మంథని బస్సు డిపో ఏరియాలో ఆటో ట్రాలీలో దాదాపు 40 క్వింటాళ్ల పైన రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పలువురు పట్టుకున్నారు. స్మగ్లర్లు రేషన్ షాపుల నుంచి సేకరించిన ఈ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

బీఆర్ఎస్ ఎన్నికల క్యాంపెన్ ప్రారంభం

రామగిరి ఏప్రిల్ 14 : పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ తన ఎన్నికల క్యాంపెనింగ్ ప్రారంభించింది. ఇందు కోసం వివిధ ప్రాంతాల నుంచి పార్టీ కార్యకర్తలు మండలంలోని పలు గ్రామాల్లోకి చేరుకోని బీఆర్ఎస్ ఎంపీ ఆభ్యర్థి కోప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని ఆభ్యర్థిస్తూ తమ ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఆదివారం బేగంపేట ముత్తారం ప్రధాన రహదారిలో గల ఇండ్లు, ప్రధాన కూడల్లో పోస్టరు అంటించి ముమ్మరంగా ప్రచారం చేశారు.

రైలుకింద పడి ఆటోడ్రైవర్ ఆత్మహత్య

జ్యోతినగర్(రామగుండం), ఏప్రిల్ 14: రామగుండం పెద్దంపేట రైల్వేస్టేషన్ మధ్య గురుకుల పాఠశాల ఏరియాలో ఆదివారం గుర్తు తెలియని రైలుకిందపడి భీమయ్యకాలనీకి చెందిన ఆటో డ్రైవర్ దండుగుల అంజి(29)ఆత్మహత్య చేసుకున్నట్లు జీఆర్‌పీ పోలీసులు తెలిపారు. కుటుంబ సమస్యలతోనే బలవన్మరణానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. భార్య లావణ్య ఫిర్యాదు మేరకు జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ విడుదల

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్ 14: అఖిల భారత అగ్నిమాపక వారోత్సవాల వాల్‌పోస్టర్, పాంప్లెట్స్, స్టికర్స్‌లను ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ విడుదల చేశారు. ఈ నెల 20 వరకు ప్రజా సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో మాక్ డ్రిల్ ఏర్పాటుతో అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంతక ముందు అగ్నిమాపక శాఖలోని అమరులకు అంజలి ఘటించారు. ఇక్కడ పెద్దపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డీ శ్రీనివాస్, లీడింగ్ ఫైర్ మ్యాన్ ఎండీ సిరాజుద్దీన్, డ్రైవర్ నీ చంద్రయ్య, సిబ్బంది కే శ్రీనివాస పీ నరేందర్ ఉన్నారు.

క్రీడాకారులను మరింత ప్రోత్సహించాలి

పెద్దపల్లిరూరల్, ఏప్రిల్14: గ్రామీణ క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాలని ఎస్ఐ స్వామి అన్నారు. పెద్దపల్లి రాఘవాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సూచనలతో స్థానిక పీఈటీ సురేందర్ గ్రామంలోని యువకులకు వాలీబాల్ పోటీలను నిర్వహించారు. విజేతలకు ఎస్ఐ, హెచ్ఎం హన్మంతు బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో కార్యదర్శి శ్రీధర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

దళిత బంధు రూ.12లక్షలు ఉత్తమాటేనా?

కోల్‌సిటీ, ఏప్రిల్ 14: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దళిత బంధు పథకాన్ని రూ.12లక్షలకు పెంచుతామని చెప్పింది ఉత్తమాటేనా అని దళిత సంఘం నాయకుడు నీరటి శ్రీనివాస్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 5 నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు దళిత బంధు ఊసెత్తకపోవడం నమ్మించి మోసం చేయడమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు దళిత బందు పథకాన్ని రూ.12లక్షలకు పెంచుతా మని చెబితే ఆశ పడి దళితులు ఓట్లు వేశారన్నారు. అంబేద్కర్ జయంతి రోజున కూడా కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ కూడా దళిత బంధు ప్రస్తావన తీసుకరాకపోవడం చూస్తుంటే అసలు ఆ పథకం అమలు చేసే ఉద్దేశం లేనట్టు ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో దళితులు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

'ఖని' ఫొటోగ్రాఫర్ల ఔదార్యం

బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఫొటోగ్రాఫర్ల సంఘం నాయకులు

- బాధిత కుటుంబానికి రూ.1.60లక్షల ఆర్థిక సాయం

కోల్‌సిటీ, ఏప్రిల్ 14: అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన మహిళ కుటుంబానికి గోదావరిఖని ఫొటో అండ్ వీడియో గ్రాఫర్లు అండగా నిలిచారు. బాధిత కుటుంబానికికి కొండంత సాయం అందించారు. గంగానగర్‌కు చెందిన సోఫియా బేగం స్థానిక మాత కలర్ ల్యాబ్‌లో పని చేస్తుండగా, రెండు నెలల క్రితం తీవ్ర జ్వరంతో మృతి చెందింది. ఆమె కుటుంబ పరిస్థితి తెలుసుకొన్న ఫొటోగ్రాఫర్లు, తమ సంఘం తరపున ఆదివారం సోఫియా కుటుంబ సభ్యులకు రూ.1,60 లక్షలు జిల్లా అధ్యక్షుడు రెడ్డి భాస్కర్, తెలంగాణ మహిళా ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దమ్మాల తులసీ ఆదివారం అందజేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సాయం అందించిన ఫొటోగ్రాఫర్లకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు హుస్సేన్, రాపర్తి శ్రీనివాస్, శైలేందర్, నాగరాజు, శనిగరపు మల్లేశ్, బండారి ప్రసాద్, పోగుల విజయ్, వనపర్తి శ్రీనివాస్,దుస్స మహేశ్, తొగటి శ్రీధర్, రామగిరి శ్రీనివాస్, రామకృష్ణ, శ్యాంప్రసాద్, విక్రమ్, శేఖర్, రాకేశ్, అజయ్ తదితరులున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం.

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్14: కాల్వశ్రీరాంపూ